మంత్రి బొత్స సత్యనారాయణ నేడు జిల్లాకు రాక

విశాలాంధ్ర- విజయనగరం : రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సోమవారం జిల్లాలో పర్యటించనున్నారు. మంత్రి ఉదయం 10 గంటలకు మెరకముడిదాంలో డిసిసిబి బ్రాంచి కార్యాలయ భవనాన్ని ప్రారంభిస్తారు. 10-30 గంటలకు ఉత్తరాపల్లి లో రైతు భరోసా కేంద్రం, గ్రామ సచివాలయం భవనాలను ప్రారంభిస్తారు.

గొంప కృష్ణ చేతుల మీదుగా బోరుబావి ప్రారంభం

విశాలాంధ్ర-జామి: మండల కేంద్రమైన జామి పంచాయతీ పరిధిలోని అప్పన్నపాలెం గ్రామ పొలాలలో తాగునీటికి రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎస్.కోట నియోజకవర్గం టిడిపి యువ నేత గొంప కృష్ణ రైతుల ఇబ్బందులు తీర్చేందుకు బోరుబావిని ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం బోరును ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. నిత్యం ప్రజలకు ,రైతులకు ఏ ఇబ్బంది కలిగిన తానున్నానని ముందుకు వస్తున్న గొంప కృష్ణ సేవా కార్యక్రమాలను స్థానికులు కొనియాడుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బండారు పెద్దబాబు, విశాఖ పార్లమెంటరీ పార్టీ నాయకుడు చంద్రశేఖర్, పార్లమెంటరీ పార్టీ మహిళా కార్యదర్శి ఇప్పాక వెంకట త్రివేణి, మండల తెలుగు యువత అధ్యక్షుడు రాయవరపు శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మరింత చేరువగా మన ప్రభుత్వం : జెడ్పీ చైర్మన్ మజ్జి

విశాలాంధ్ర-చీపురుపల్లి: మండలంలోని వైయస్ఆర్‌పార్టీ కార్యాలయంలో ఆదివారం జగనన్న సురక్ష కార్యక్రమంపై నియోజకవర్గం పార్టీ నాయకులకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పాల్గొన్నారు. అయన మాట్లాడుతూ ఒక పక్క రాష్ట్ర అభివృద్ధి మరో పక్క సంక్షేమ పథకాలు విషయంలో ఎక్కడ కూడా అవినీతికి తోవలేకుండా మన ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.. రోజు రోజుకి మరింత ప్రజలకు చేరువుగా వుండే విధంగా జగనన్న మరో మంచి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. జగనన్న సురక్ష క్యాంపు నియోజకవర్గంలో ప్రతి మండల అధికారులు అలాగే సచివాలయం సిబ్బంది. సచివాలయం కన్వీనర్లు. వాలంటీర్లు.గ్రామ ప్రజా ప్రతినిధులు ు కచ్చితంగా ఈ జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ముందుగా ప్రతి వాలంటరీకి ఒక యాప్ ఇచ్చారు. దీనివల్ల మనకు ఏవైతే జగనన్న సురక్ష కార్యక్రమం కింద ఇచ్చారో ఎవరైనా ఇంట్లో సమస్య ఉందొ వాటిపై క్లిక్ చేసిన అప్లోడ్ చెయ్యాలి. ముఖ్యంగా మండల ఎంపీపీలు, జడ్పీటీసీలు మండల నాయకులు. సర్పంచ్లు . ఎంపీటీసీలు. సర్పంచ్లు సమన్వయం ఐయి ప్రేతి ఇంటికి వెళ్లి జగనన్న ప్రెవేశపెట్టిన సురక్ష కార్యక్రమం గురించి వివరించండి అని అయన తెలియచేసారు. ముఖ్యంగా ఇంకా మూడో గృహసారధిని కూడా నియమించాలి అది ఎలా అంటే ఒక వాలంటీరి కుటుంబ సభ్యులలో ఒక్కరై ఉండే విదంగా మండలం ఎంపీపీలు జడ్పీటీసీ లు సచివాలయ కన్వీనర్లు తప్పక బాధ్యత తీసుకోవాలని ఆయన వివరించారు.ఏ ఒక్కరు కూడా మా గ్రామం ఇ సంక్షేమ పథకాలు అందలేదు అనే మాట వినపడకూడదు అనేదే జగనన్న ముఖ్య ఉద్దేశ్యం అని అయన అన్నారు. ఇదంతా జగనన్న సురక్ష కేంప్ కార్యక్రమం నిర్వహించక వారం రోజులు ముందు చెయ్యాలి తరువాత ఒక కేంప్ నిర్వహించి దాని ద్వారా ఇ సమస్యలు పరిష్కారం చేసుకోవచ్చు అని అయన అన్నారు.ఇ కార్యక్రమంలో నియోజకవర్గం మండల పరిషత్ అధ్యక్షులు. పార్టీ అధ్యక్షులు. జడ్పీటీసీలు ఎంపీటీసీలు సర్పంచ్లు. సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతకు నెలవు ఈ నేల...

నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: కళలకు, ఆధ్యాత్మికతకు నెలవైన విజయనగరంలో పుట్టడం ఒక అదృష్టమని నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. గురజాడ వంటి ఎంతో మంది మహానుభావులు నడయాడిన ప్రాంతమని గుర్తు చేశారు. శ్రీ సత్యసాయి ధ్యాన మండలి (విజయవాడ) రజతోత్సవ వేడుకలను నగరంలోని ఎస్.వి.ఎన్ నగర్ సుజాత కన్వెన్షన్ సెంటర్లో ఆదివారం నిర్వహించారు. ధ్యానమండలి సభ్యులు పెద్దఎత్తున హాజరయ్యారు. ఉత్సవ కమిటీ అధ్యక్షురాలిగా కోలగట్ల శ్రావణి.. తొలుత ధ్యానమండలి వ్యవస్థాపక అధ్యక్షులు బిక్షమయ్య గురూజీతో కలిసి దత్తాత్రేయ చిత్రపటం వద్ద జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. సత్యసాయి ధ్యానమండలి వారు ఒక పెద్ద కుటుంబాన్ని ఆధ్యాత్మికతవైపు నడిపిస్తున్నారని, మంచి సందేశాన్ని సమాజానికి అందిస్తున్నారని తెలిపారు. ఆధ్యాత్మికత భావాన్ని ప్రజల్లో పెంపొందించడం తోపాటు, అనాథ పిల్లలకు అండగా నిలవడం, సేవా కార్యక్రమాలు చేపట్టడం ప్రశంసనీయమన్నారు. స్థానిక శాసనసభ్యులు కోలగట్ల వీరభద్ర స్వామి ప్రజాసేవే పరమార్థంగా నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. అన్నార్తుల ఆకలి తీర్చడం కన్నా, గొప్ప కార్యం మరొకటి ఉండదని భావించి నగరంలో ఉచితంగా భోజనం అందించే ఆరు ఫుడ్ బ్యాంకులు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఆయన ఆశయాలను, సేవా భావాన్నే తాను వారసత్వంగా తీసుకున్నానని వెల్లడించారు. ప్రజలంతా ఈర్ష్యను విడనాడి, సన్మార్గం వైపు నడవాలని పిలుపునిచ్చారు. సత్యసాయి ధ్యాన మండలి వ్యవస్థాపక అధ్యక్షులు బిక్షమయ్య గురూజీ మాట్లాడుతూ.. ప్రస్తుతం ఆధ్యాత్మికతను వక్రీకరించడం వల్ల అశాస్త్రీయంగా మారిందని చెప్పారు. మన అంతరంగంలోనే ఆధ్యాత్మికత ఉందన్న విషయాన్ని మరిచిపోయి బయట ఎక్కడో వెతుకుతున్నారని తెలిపారు. ఆధ్యా త్మికంగా ఎదగాలను కుంటే ఏ సంస్థ తోనూ, ఏ గురువు తోనూ భౌతిక సం బంధం కోరుకోవద్దని హితవు పలికారు. కళలకు, సాహిత్యానికి, ఆధ్యాత్మికతకు విజయనగరం పుట్టినిల్లు కనుకనే ఈ వేడుకలను ఇక్కడ నిర్వహిస్తున్నామని చెప్పారు. అనం తరం రజతోత్సవ సంచికను అతిథులు ఆవిష్కరించారు. నర్తనశాల అకాడమీ విద్యార్థులు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యాలు ఆహూతులను రంజింపజేశాయి. ధ్యాన మండలి సభ్యులు కోలగట్ల శ్రావణికి ఉచితరీతిన సత్కరించారు. కార్యక్రమంలో శశిభూషణ్ గురూజీ, గంగు నాయుడు గురూజీ తదితరులు పాల్గొన్నారు.

మిగులు సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం

గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ టిఎం ఫ్లోరెన్స్

విశాలాంధ్ర-వేపాడ: మండల కేంద్రం వేపాడ శివారు బక్కునాయుడు పేటలో గల అంబేద్కర్ గురుకులం పాఠశాలలో మిగులు సీట్లకు అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని పాఠశాల ప్రిన్సిపాల్ టి.ఎం. ఫ్లోరెన్స్ తెలిపారు. పాఠశాలలో 6వ తరగతిలో 33సీట్లు,7వ తరగతిలో 26సీట్లు,8వ తరగతిలో 15సీట్లు,9వ తరగతిలో 9సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. పాఠశాలలో దరఖాస్తులు సమర్పించ డానికి ఈనెల 28వ తేదీ వరకు గడువు ఇవ్వడం జరిగిందన్నారు. దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రాల జెరాక్స్ కాపీలతో సమర్పించాలన్నారు. దరఖాస్తు దారులందరికి ఈనెల 30న ఉదయం 10గంటలకు అబ్జెక్టివ్ తరహాలో ప్రవేశ పరీక్ష ఉంటుం దన్నారు. ఈ పరీక్ష ముందు తరగతిలోని పాఠ్యంశాలుపై ఉంటుందని తెలిపారు. పరీక్షలో వచ్చిన మార్కులు రిజర్వేషన్ల ప్రకారంగా సీట్లు కేటాయించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ ఫ్లోరెన్స్ తెలిపారు.

అక్కివరం మోడల్ స్కూల్ లో 7, 8, 9 తరగతులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రిన్సిపల్ సిహెచ్ సంధ్య

విశాలాంధ్ర-డెంకాడ: 2023-24 విద్యా సంవత్సరానికి మండలంలో గల అక్కివరం మోడల్ స్కూల్ లో 7,8,9తరగతులకు అర్హులైన విద్యార్థులనుండి దరఖాస్తులు కోరడమైనదని ప్రిన్సిపల్ సి.హెచ్ . సంధ్య తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ఓసీ /బీసీ వారైతే 150 రూపాయలు, ఎస్సీ, ఎస్టీ వారైతే 100 రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి చేసిన దరఖాస్తు తో పాటుగా స్టడీ సర్టిఫికెట్, ఆధార్, కుల ధ్రువీకరణ పత్రం సమర్పించాలని, అభ్యర్థులకు జూన్ 30 న ప్రవేశపరీక్ష నిర్వహించ బడుతుందని, ఈ పరీక్ష ఆంగ్ల మాధ్యమంలో ఉంటుందని, తెలుగు, ఇంగ్లీష్ , మాథ్స్, సైన్స్ , సోషల్ మొత్తం ఐదు సబ్జెక్టుల్లో 100 మార్కులకు నిర్వహించబడుతుందని మరియు పరీక్షల్లో వచ్చే మెరిట్ మార్కులను బట్టి జిల్లా విద్య కమిటీ వారిచే ఎంపిక జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే ఆరవ తరగతి మరియు ఇంటర్ ప్రథమ సంవత్సరం లో ఎంపికైన అయిన విద్యార్థుల లిస్టు ప్రకటించామని, వీరికి ఫోన్ ద్వారా సమాచారం అందిస్తున్నామని, అడ్మిషన్ పొందటానికి ఆరవ తరగతి కి రికార్డు షీటు, ఇంటర్కి టీసీ తప్పనిసరి అని ఒక ప్రకటనలో తెలిపారు.

మృతుడి కుటుంబానికి రూ. 8లక్షల పరిహారం

- క్వారీ యజమానితో కుదిరిన ఒప్పందం
- మృతుడి కుటుంబ సభ్యుల అంగీకారం

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని రామ స్వామిపేట క్వారీలో శనివారం సాయంత్రం జరిగిన ప్రమాదంలో మృతిచెందిన గెమ్మెల బుద్ధు కుటుంబానికి క్వారీ యాజమాన్యం రూ. 8లక్షల పరిహారం అందించేందుకు ఇరువర్గాల మధ్య ఒప్పందం కుదిరింది. విశాఖ జిల్లా బొర్రాగుహల జంక్షన్ సమీపంలోని పూలుగుడా గ్రామానికి చెందిన బుద్ధు ప్రమాదవశాత్తు మృతి చెందగా మృతుడి భార్యా పిల్లలు, తల్లిదండ్రులు వీధిన పడే పరిస్థితి రాకుండా చూడాలని కుటుంబ సభ్యుల కోరిన మేరకు క్రషర్లు, క్వారీల యాజమాన్యం క్వారీ కార్మికులు చర్చించి మృతుడి కుటుంబానికి తక్షణ సాయం కింద రూ. 8లక్షల పరిహారం చెల్లించేందుకు ముందుకు రాగా అందుకు వారు అంగీకారం తెలియజేసారు. అలాగే రూ. 5లక్షల బీమా సొమ్ము వచ్చేలా కృషి చేయడంతో పాటు బీమా సొమ్ము అందే వరకు మృతుడి కుటుంబానికి ఇప్పటివరకు చెల్లించిన నెల జీతంలో సగం జీతం చెల్లించేందుకు యాజమాన్యం అంగీకరించింది. ఈ చర్చల్లో యాజమాన్యం యూనియన్ సభ్యులు కొట్యాడ రమణమూర్తి, ఆళ్ళ మురళి, గళ్ళ శివమణికంఠ నాయుడు, ఆళ్ళ కుమార్, కె రాజేష్, క్వారీ కార్మికులు పాల్గొన్నారు.

జనసేనలో అప్పన్నపేట గ్రామస్తులు చేరిక

జనసేనకు శుభపరిణామం : లోకం మాధవి

విశాలంధ్ర-భోగాపురం: జనసేన నాయకురాలు లోకం మాధవి, మండల అధ్య క్షుడు వందనాలు రమణ, సీనియర్ నాయకులు పల్లా రాంబాబు,పల్లంట్ల జగదీష్ ఆధ్వర్యంలో అప్పన్నపేట గ్రామ ప్రజలు ఆదివారం జనసేన పార్టీలో కలిశారు. భారీగా వచ్చిన అప్పన్నపేట గ్రామానికి చెందిన గ్రామ ప్రజలకు లోకం మాధవి పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. జనసేనలో మా గ్రామానికి, గ్రామ ప్రజలకు తగిన గుర్తింపు ఇస్తామన్న నాయకురాలు మాధవి ఇచ్చిన మాట మేరకు జనసేన పార్టీ తో కలుస్తున్నామని, ఇక నుంచి మా పయనం జనసేనతో నేనని గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భముగా లోకం మాధవి మాట్లాడుతూ జనసేన కుటుంబంలోకి అప్పన్న పేట గ్రామ ప్రజలకు స్వాగతం పలుకుతున్నామని, అప్పన్నపేట గ్రామస్తులు జనసేన పార్టీలోకి చేరడం ఎంతో శుభ పరిణామం అని ఇదే గెలుపుకు మొదటి అడుగుగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అయిన యర్ర రాము, వనం అడివులు, వనం అప్పన్న, వనం నారాయణ, వనము నర్సయ్య, గ్రామ యువకులు, స్త్రీలు, జనసేన కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-నెల్లిమర్ల: అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంగా వైసిపి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు వెల్లడించారు. మండలంలోని మొయిదలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా నాయకులు, సచివాలయ సిబ్బంది వలంటీర్లు, గృహసారథులు ఇంటింటికీ వెళ్ళి అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా అధికారులు పర్యవేక్షిస్తారని చెప్పారు. అలాగే సచివాలయాల ద్వారా జనన, మరణ ధృవపత్రాలు, సీసీ ఆర్సీ, రేషన్ కార్డు డివిజన్, హౌస్ హెూల్డ్ డివిజన్, కుల, ఆదాయ ధృవపత్రాలు సచివాలయాల ద్వారా ఉచితంగా అందించనున్నట్లు చెప్పారు. కులమతాలు పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని చెప్పారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-గంట్యాడ: ప్రజల కోసం అనునిత్యం ఆలోచన చేస్తున్న ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని ప్రతి ఒక్కరూ ఆయనకు మద్దతుగా నిలిచి మరలా అధికారంలోకి తీసుకురావలసిన బాధ్యత మన అందరిపై ఉందని ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య అన్నారు. ఆదివారం నీలావతి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే అప్పల నరసయ్య పాల్గొన్నారు. స్థానిక నాయకులు అధికారులతోకలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ పీరుబండి హైమావతి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పి జైహింద్ కుమార్ జడ్పిటిసి వి నరసింహమూర్తి ఎంపీటీసీ గుల్లిపల్లి మంగమ్మ సర్పంచ్ వర్రి సుధా అధికారులు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉప సర్పంచ్ కు శ్రద్ధాంజలి ఘటించిన జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి: మండలం అలజంగి గ్రామ ఉపసర్పంచ్ పొట్నూరు లక్ష్యం నాయుడు ఇటీవల ఆత్మహత్య చేసుకుని మృతి చెందారు. ఆదివారం అలజంగి గ్రామంలో మృతుడుకు పెద్దకర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ,జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు హాజరై మృతుడు లక్ష్మమ్ నాయుడు ఆత్మకు శాంతి చేకూరాలని తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుడు కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు, జడ్పీటీసీ సంకిలి శాంతకుమారి,వివిధ గ్రామ సర్పంచులు, వైసీపీ నాయకులు ఉన్నారు.

నేను అండగా ఉంటా దూసుకుపోండి

మండల జనసేన నేతలకు మర్రాపు భరోసా

విశాలాంధ్ర-జామి: జనసేన పార్టీ తరపున ఏ కార్యక్రమాలు చేసినా నా వంతు సహకారం ఉంటుందని, పార్టీ కార్యక్రమాలకు నేను అండగా ఉంటానని గజపతినగరం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ మర్రాపు సురేష్ మండల జనసేన నాయకులకు భరోసా ఇచ్చారు.ఆదివారం గజపతినగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఆఫీసులో ఇటీవల జామి మండలం జనసేన పార్టీలో జాయిన్ అయిన దేగల ఈశ్వరరావు తన అనుచరులతో కలసి గజపతినగరం నియోజకవర్గం ఇంచార్జ్ మర్రాపు సురేష్ ని మర్యాద పూర్వకంగా కలిశారు .ఆయనతో పాటు కార్యక్రమంలో జామి మండల నాయకులు పివిఆర్ వర్మరాజు ,పోతల రాంబాబు, కిలారి రాము, వారధి స్వామి నాయుడు, పిన్నింటి నవీన్,మధు, జన సైనికులు పాల్గొనడం జరిగింది. జామి మండలంలో జనసేన పార్టీ బలోపేతానికి సంబంధించి ఎలాంటి కార్యక్రమాలు చేయాలో, ఏ విధంగా ముందుకు వెళ్లాలో అనే విషయాలపై పూర్తిస్థాయిలో చర్చించడం జరిగింది.జామి మండలంలో జరిగే ప్రతి కార్యక్రమానికి నియోజకవర్గం తరఫున, జనసేన పార్టీ తరఫున పూర్తిస్థాయి మద్దతు ఉంటుందని మర్రాపు సురేష్ భరోసా ఇవ్వడం జరిగింది.

రక్షణగోడ నిర్మించాలి..

విశాలాంధ్ర-శృంగవరపుకోట: మండలంలోని బొడ్డవర పంచాయతీ శివారు దబ్బగుంట గిరిజన గ్రామం వెళ్లే ప్రధాన రహదారిని ఆనుకుని 20 అడుగుల లోతున ఉన్న గెడ్డ వద్ద రక్షణ గోడ లేకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందని వాహన చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే రహదారిని ఆనుకుని ఉన్న గోతివద్ద పిచ్చి మొక్కలు, తుప్పలు ఏపుగా పెరగడంతో గెడ్డ గొయ్యి కానరాని పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించే క్రమంలో రోడ్డు పక్కకు దిగితే గెడ్డగోతిలో వాహనాలు పడి ప్రాణాలు పోయే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గిరిజన యువకులు కలవరపడుతున్నారు. ఇప్పటికైనా గెడ్డకు, ప్రధాన రహదారికి మధ్యన రక్షణగోడ నిర్మించాలని స్థానిక గిరిజనులు కోరుతున్నారు.

టీడీపీ గెలుపునకై కృషి..

కురుపాం టీడీపీ నియోజక వర్గ ఇంచార్జి తోయక జగదీశ్వరి

విశాలాంధ్ర -సీతానగరం: రానున్న ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేయడానికి నిరంతరం నియోజక వర్గంలో కష్టపడి పనిచేస్తున్నట్లు కురుపాం టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి తోయక జగదీశ్వరి తెలిపారు. ఆదివారం ఆమె మండలంలోని జోగమ్మపేట గ్రామంలో టీడీపి సీనియర్ నాయకుడు బొమ్మినాయుని లక్ష్మణరావు ఇంటివద్ద కొద్దిసేపు విశాలాంధ్రతో మాట్లాడారు. మాజీమంత్రి శత్రుచర్ల విజయరామరాజు, నియోజకవర్గంలోని టీడీపి పార్టీ పెద్దలు, అభిమానులు, కార్యకర్తలందరి సహకారం, ఆశీస్సులవల్లే అదినేత తనకుఅప్పగించిన నియోజక వర్గఇంచార్జి బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రానున్న సాధారణ ఎన్నికలలో కురుపాంలో టీడీపి విజయంతోపాటు చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసేంతవరకు అహర్నిశలు కార్యకర్తగా పనిచేస్తానని చెప్పారు.నిరంతరం పార్టీ అదేశాలు, సూచనలు, సలహాలను పాటిస్తూ నియో జకవర్గంలో వాటిని అమలుచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామ కమిటీలతో అనుసంధానంగా ఉండి పార్టీ కార్యక్రమాలని ముందుకు తీసుకొని వెళ్తున్నట్లు చెప్పారు.పార్టీ కార్యక్రమాలను విస్తృతంగ చేయడం జరుగుతుందన్నారు.యువగలం యాత్రలో కూడా రెండురోజులు జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌తో వెళ్లానని చెప్పారు. లోకేష్ యువగలం పాద యాత్రకు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. టీడీపి అధినేత ఇటీవల ప్రకటించిన మ్యానిపెస్టోకు గ్రామాల్లో అనూహ్యస్పందన లభిస్తోందని చెప్పారు. టీడీపి ఆధ్వర్యంలో హౌస్ మ్యాపింగు, ఓటర్ల పరిశీలనా కూడా చేస్తునట్లు తెలిపారు.కార్యక్రమంలో అరుకు పార్లమెంటు పోల్ మేనేజ్మెంట్ ఇంచార్జి పాలూరు శ్రీనివాసరావు, అరకు పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి ట%శీ%కల శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జి బొమ్మినాయుని లక్ష్మణరావు, బూత్ ఇంచార్జ్ బొమ్మినాయిని శ్రీనివాసరావు, బొమ్మి నాయుని గంగమ్మలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలకు గాయాలు

విశాలాంధ్ర-బెలగాం: రోడ్డు ప్రమాదం లో భార్యాభర్తలకు గాయాలైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పార్వతీపురం మండ లం వెంకంపేట పంచాయతీ గృహలక్ష్మీ నగర్ కు చెందిన యాంద్రాపు సరోజిని, చుక్క అప్పలనాయుడు భార్యాభర్తలు, ఇద్దరూ ఉపాధ్యాయులు. ఆదివారం ఉదయం ఇద్దరూ కలిసి మోటార్ సైకిల్ పై పార్వతీపురంలో మార్కెట్ చేయడానికి వస్తుండగా గాంధీ సత్రం సమీపంలో ఎదురుగా మోటార్ సైకిల్ పై వస్తున్న బెలగాం సూర్య బుక్ స్టోర్స్ ప్రక్క నివాసి రహీమత్ ఆలీ ఢీ కొట్టాడు. ఈసంఘటనలో భార్యాభర్తలిద్దరికీ గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే ఆటోలో పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

గిరిజన ప్రాంతంలో సి.ఎం పర్యటనకు ఏర్పాట్లు కట్టుదిట్టం

సభాస్థలి, హెలిప్యాడ్ తదితర ఏర్పాట్లు పరిశీలించిన డిప్యూటీ సీఎం
జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర-కురుపాం/పార్వతీపురం : రాష్ట్ర ముఖ్య మంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి మొట్ట మొదటిసారిగా పార్వతీపురంమన్యం జిల్లాలో ఈనెల 28న పర్యటించనున్న సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత తీసుకొని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమశాఖామంత్రి పీడితరాజన్నదొర పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన జిల్లాపరిషత్ చైర్మన్ చిన్నశ్రీను, సీఎం ప్రోగ్రాం సమన్వయకర్త తలశిలరఘురామ్, జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ గోవింద రావు, జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్ రాజు, కురుపాం, పార్వతీపురం ఎమ్మెల్యేలు పాముల పుష్పశ్రీవాణి, అలజింగి జోగారావు, టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ తదితర ప్రజా ప్రతినిధులు,జిల్లా అధికారులతో కలిసి సభాస్థలిని, హెలిప్యాడ్ ను సందర్శన చేశారు. గిరిజన సాంప్రదాయాలకు నిలయంగా ఉన్న కురుపాం నియోజ కవర్గంలోని కురుపాంలో ముఖ్యమంత్రి సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా త్మకంగా అమలు చేస్తున్న అమ్మ ఒడి ఆర్థిక సహాయకార్యక్రమం క్రింద తల్లుల ఖాతాల్లో దాదాపు రూ.6,500 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి బటన్ నొక్కి ఇక్కడ నుండి వేయనున్నారని తెలిపారు. నాలుగవ విడత అమ్మఒడి కార్యక్రమం ఒకమహిళా శాసనసభ్యులున్న నియోజకవర్గంలో జరగటం గమనార్హం.అమ్మ ఒడి కార్యక్రమంలో భాగంగా జిల్లాకు ముఖ్యమంత్రి విద్యా సంవత్సరం ఆరంభం లో రావడం శుభసూచకం. ఇప్పటికే పదవ తరగతి పరీక్షలలో 87.40 శాతం సాధించి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవడం అందరికీ తెలిసిందే. విద్యా సంవత్సరం ఆరంభంలోనే విద్యార్థులకు జగనన్న కిట్లు, ఇతర అవసరమైన వస్తువులు దాదాపుగా పంపిణీ చేసి నూతన విద్యా సంవత్సరం ఉత్సాహంగా ప్రారంభం జరిగింది. ముఖ్య మంత్రి రాకతో విద్యార్థులలో మరింత ప్రేరణ కలిగి చదువుల్లో ముందడుగు వేస్తూ జిల్లాను ఆదర్శంగా నిలపడంలో దోహదం చేయగలరు. జిల్లాలో 2021-22 సంవత్సరంలో 86,409 మంది తల్లుల ఖాతాల్లో రూ.139.61 కోట్లు జమ అయ్యాయి. ఈసందర్భంగా ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర మాట్లాడుతూ అమ్మఒడి కార్యక్రమానికి సీఎం మన్యం జిల్లాలోని మన్యం ప్రాంతమైన కురుపాం రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లాలను ఏర్పాటుచేసిన తరువాత జిల్లాకు మొట్టమొదటిసారి ముఖ్యమంత్రి హెూదాలో జగన్మోహన్ రెడ్డి రావడం జిల్లా ప్రజలకు సంతోషంగా ఉందని తెలిపారు. జగనన్న కురుపాం రానున్నతరుణంలో గిరిజనుల్లో పండుగ వాతావరణం నెలకొందని చెప్పారు. గిరిజన ప్రజలను పలకరించేందుకు జగన్ కురుపాం వస్తున్నారన్నారు. ప్రధానంగా గిరిజన ప్రాంతాల్లో విద్య వెనుకబడిఉందని సీఎం జగన్మోహన్ రెడ్డి వచ్చాక విద్యవ్యవస్థకు పెద్దపీట వేశారని తెలిపారు. అమ్మ స్థానాన్ని గౌరవిస్తూ కన్నతల్లులకు వందనంచేస్తూ అమ్మఒడి కార్యక్రమం చేపట్టారని చెప్పారు. ఒకప్పుడు చదువుల్లో కేరళ మొదటిస్థానంలో ఉండేదని, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ను జగన్ మొదటిస్థానంలో నిలబెట్టారన్నారు. గిరిజన ప్రాంతమైన కురుపాంలో రూ.150 కోట్లతో గిరిజన ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేశారని ఆయన అన్నారు. సాలూరు నియోజకవర్గంలో గిరిజన వర్సిటీకి కూడా త్వరలోనే సీఎం శంకుస్థాపన చేయనున్నట్లు రాజన్నదొర తెలిపారు.

ముఖ్యమంత్రి పర్యటన వివరాలు

ముఖ్యమంత్రి కార్యాలయం విడుదల చేసిన సమాచారం ప్రకారం ఈనెల 28న ఉదయం 8గంటలకు సీఎం తనఇంటివద్ద నుండి బయలుదేరి ఉదయం 10గంటలకు చినమేరంగిలోని హెలిప్యాడ్ వద్దకు హెలికాప్టర్లో చేరుకుంటారు. అక్కడ 10.05నిమిషాల నుండి 10.15వరకు స్థానికనాయకులతో పరిచయ కార్యక్రమం, వారితో మాట్లాడతారు.ఆనంతరం ఉదయం 10.15గంటలకు రోడ్డు మార్గంద్వారా బయలుదేరి చినమేరంగి నుండి కురుపాం సభాస్థలివద్దకు 10.30గంటలకు చేరుకుంటారు. ఉదయం 10.30నుండి 10.35వరకు స్టాల్స్ సందర్శన, ఎంపిక చేసిన లబ్దిదారులతో గ్రూపు ఫోటోకార్యక్రమం, 10.35నుండి 12.15వరకు ముఖ్యమంత్రికి ఆహ్వానం,జ్యోతి ప్రజ్వలన,జిల్లా కలెక్టరు స్వాగత ఉపన్యాసం, అమ్మ ఒడిపై వీడియో ప్రదర్శన, ప్రజాప్రతినిధుల స్పీచ్,లబ్దిదారుల అభిప్రాయాలనంతరం ముఖ్యమంత్రి ఉపన్యాసం ఉంటుందని తెలిపారు.అనంతరం అమ్మ ఒడి డబ్బులు విడుదల , ముఖ్యమంత్రికి సన్మానం తదితర కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. మధ్యహ్నం 12.15గంటలకు సభాస్థలి నుండి తిరుగు ప్రయాణంలో రోడ్డు మార్గంద్వారా బయలుదేరి మధ్యాహ్నం 12.25 గంటలకు చినమేరంగి హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడ 12.25 గంటలనుండి 12.55వరకు మరలా స్థానికనాయకులతో మాట్లాడతారు. తిరిగి 1.00గంటకు చినమేరంగినుండి బయలుదేరి సాయంత్రం 3.00గంటలకు సీఎం రెసిడెన్సీకి చేరుతారని ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాలు తెలిపాయి.

ఏజెన్సీ లో 28న సిఎం పర్యటన

విశాలాంధ్ర-కురుపాం : రాష్ట్ర ముఖ్య మంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి మొట్ట మొదటి సారిగా పార్వతీపురం మన్యం జిల్లాలో ఈ నెల 28న పర్యటించనున్నారు. గిరిజన సాంప్రదాయాలకు నిలయంగా ఉన్న కురుపాం నియోజకవర్గం కురుపాం మండల కేంద్రంలో ముఖ్య మంత్రి సభ ఏర్పాటు చేయడం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అమ్మ ఒడి ఆర్థిక సహాయ కార్యక్రమం క్రింద తల్లుల ఖాతాల్లో దాదాపు రూ.6,500 కోట్లను రాష్ట్ర ముఖ్య మంత్రి బటన్ నొక్కి వేయనున్నారు. నాలుగవ విడత అమ్మ ఒడి కార్యక్రమం ఒక మహిళా శాసన సభ్యులు ఉన్న నియోజక వర్గంలో జరగటం మరో గుర్తించదగిన విషయం. అమ్మ ఒడి కార్యక్రమంలో భాగంగా జిల్లాకు ముఖ్య మంత్రి విద్యా సంవత్సరం ఆరంభంలో రావడం శుభసూచకం. ఇప్పటికే పదవ తరగతి పరీక్షలలో 87.40 శాతం సాధించి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవడం అందరికీ తెలిసిందే. విద్యా సంవత్సరం ఆరంభంలోనే విద్యార్థులకు జగనన్న కిట్లు, ఇతర అవసరమైన వస్తువులు దాదాపుగా పంపిణీ చేసి నూతన విద్యా నంవత్సరం ఉత్సాహంగా ప్రారంభం జరిగింది. ముఖ్య మంత్రి రాకతో విద్యార్థులలో మరింత ప్రేరణ కలిగి చదువుల్లో ముందడుగు వేస్తూ జిల్లాను ఆదర్శంగా నిలపడంలో దోహదం చేయగలరు. జిల్లాలో 2021 - 22 సంవత్సరంలో 86,409 మంది తల్లుల ఖాతాల్లో రూ.139.61 కోట్లు జమ అయ్యాయి.

వైవీ సుబ్బారెడ్డిని కలిసిన శిష్టకరణాలు



విశాలాంధ్ర-పాలకొండ: వెనుకబడిన శిష్టకరణాలను ఓబీసీ జాబితా లో చేర్చేందుకు వీలుగా చేస్తున్న ప్రయత్నాలు కీలక దశ కు చేరుకున్నాయని ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్పర్సన్ అనుషా పట్నాయక్ అన్నారు. శనివారం ప్రభుత్వ అతిథిగృహంలో టీటీడి చైర్మన్, వైసీపీ ప్రాంతీయ సమన్వయ కర్త వైవీ సుబ్బారెడ్డిని కలిసిన అనంతరం ఆమె మీడియా తో మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఓబీసీ జాబితా లో కొన్ని కులాలను చేర్చే అంశం ప్రస్తావన కు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో వైవీ సుబ్బారెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ విషయాన్ని వైసీపీ పార్లమెంట్ ఫ్లోర్ లీడర్ దృష్టికి తీసుకువెళ్తానని .. శిష్టకరణాలను ఓబీసీ జాబితా లో చేర్చేలా కృషి చేస్తామని వైవీ సుబ్బారెడ్డి హామీ ఇచ్చినట్లు అనుషా పట్నాయక్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తున్నందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డికి, వైవీ సుబ్బారెడ్డి కి, సలహాదారులు సజ్జల రామకృష్ణ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రమౌళి, అఖిలభారత శిష్టకరణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె. వెంకటేశ్వర బెనర్జీ, ఎ.పి. శిష్టకరణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ కె మహంతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జయితి ఉమామహేశ్వరరావు, రాష్ట్ర ఎ. పి. శిష్టకరణ సంఘం మహిళా అధ్యక్షురాలు ప్రశాంతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వంతరాం చంద్రమౌళి, నరసింహారావు, రాష్ట్ర కార్యదర్శి డొంకాడ అనిల్, విశాఖ జిల్లా జనరల్ సెక్రెటరీ మంత్రి నరసింహ మూర్తి, విశాఖ జిల్లా కోశాధికారి హరినాథ్, కంటి మహంతి రామకృష్ణ, మండవకుర్తి లక్ష్మి, మనపురం శ్రీనివాసరావు ఇతర సంఘ నాయకులు పాల్గొన్నారు. హర్షం వ్యక్తం చేసిన పాలకొండ శిష్టకరణ సంక్షేమ సంఘం..డాక్టర్ బిఎస్ పట్నాయక్, వై. మురళీమోహనరావు, ఓబీసీ సాధన కన్వీనర్ బాసూరుకాంతారావు, సాహిణి శ్రీనివాసరావు, పాలవలస రమేష్‌కుమార్, పాలవలస కృష్ణకుమార్, కొట్టిశ రాజశేఖర్, బానూరు శివ సర్వేశ్వరరావు, లఖనాపురం మురళీ కృష్ణ, మందాకురిటి కాళీప్రసాద్, పక్కి శివ ప్రసాదరావు, తుంబలి వాసుదేవరావు, గొడబ విజయభాస్కర్, పెద్దఎత్తున శిష్టకరణ సామాజిక వర్గం హర్షం వ్యక్తం చేశారు.

గిరిజన సమస్యలపై ముఖ్యమంత్రిని అడుగుదాం రండి

ఆదివాసీ గిరిజన సంఘం పిలుపు

విశాలాంధ్ర-బెలగాం: ఈ నెల 28వ తేదీన రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం వస్తున్న సందర్భంగా మన్యం జిల్లా గిరిజన సమస్యలపై దరఖాస్తు ఇచ్చి అడుగుదాం రండి అని గిరిజన సంఘం జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో అనేక సమస్యలు వున్నాయని ముఖ్యంగా బోయ వాల్మీకీలను ఎస్టీ జాబితాలో చేర్చి గిరిజనులకు రిజర్వేషన్ లేకుండా చేస్తున్నారని వెంటనే ఆ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని, జిఓ నంబర్ 3ను ఎత్తివేయాలని, గిరిజన ప్రాంతంలో విద్యుత్ హైడ్రాలిక్ ప్రాజెక్టులు అదానీ కంపెనీకి ఇచ్చి గిరిజనుల భూములు లాక్కోవడానికి చూస్తున్నారని, అభివృద్ధి పేరుతో కొండలను మైనింగ్ కు ఇచ్చి గిరిజనుల వునికే లేకుండా చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అలాగే గిరిజన ఇంజినీరింగ్ కళాశాలకు భూములు ఇచ్చిన గిరిజనులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని, అనేక సంవత్సరాలు నుంచి ఏనుగులు ఈ ప్రాంతంలో తిరుగుతూ 8 మంది ప్రాణాలు తీసాయని, రైతుల పంటలకు తీవ్ర నష్టం చేస్తున్నాయని, ఏనుగులు వెంటనే అడవికి తరలించాలని అన్నారు. గిరిజన ప్రాంతంలో అనేక గ్రామాలకు రోడ్లు వేయాలని, ఏజన్సీలోని ఆసుపత్రిలలో సిబ్బంది కొరత ఉందని, మందులు కూడా లేవని అన్నారు. ఈ సమస్యలన్నిటిపై ముఖ్యమంత్రికి మొమోరాండం ఇవ్వడానికి గిరిజనులు అందరూ కురుపాం కదలి రావాలని గిరిజన సంఘం కోరుతుందన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం. రమణ, జిల్లా కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సీదరపు అప్పారావు పాల్గొన్నారు.

గొంపకు ఇన్చార్జిగా నియామకం ఎప్పుడు జరిగింది?

నియోజకవర్గ టీడీపీ శ్రేణుల అభ్యంతరం

విశాలాంధ్ర-వేపాడ: శృంగవరపుకోట తెలుగుదేశం పార్టీ యువ నాయకుడిగా చలామణి అవుతున్న గొంప కృష్ణకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకత్వం, రాష్ట్ర పార్టీ అధిష్టానం, ఏప్పుడు నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు అప్పగించిందో ఆ వర్గీయులు ప్రకటించాలని నియోజకవర్గ దేశం పార్టీ నేతలు,కొట్యాడ రమణమూర్తి,బోజంకి మహేష్, గుంటుపల్లి దేముడు నాయుడు, గోకాడ అచ్చం నాయుడు(మద్దాలు), నిరుజోగి దాలి నాయుడు మాస్టర్,బంగారు నాయుడు, గోకాడ సత్యం, గోకాడ శ్రీను,కోన సత్యం, తదితరులు ఆదివారం మండల కేంద్రం వేపాడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు.శనివారం గొంప కృష్ణ వేపాడ పర్యటనలో భాగంగా జగ్గయ్యపేట గ్రామంలో అగ్ని ప్రమాద బాధితురాలికి ఆర్థిక సహాయం అందించే కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ ఇన్చార్జి అని ఓ పత్రికలో రాయించుకోవడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.దేశం పార్టీ అధిష్టానం మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారిని నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించి సంవత్సరాలు గడుస్తున్నాయని, పార్టీ అధిష్టానం ఆమెను ఇన్చార్జి బాధ్యతలు నుండి ఎప్పుడు తొలగించిందో,గొంప కృష్ణకు ఎప్పుడు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించిందో వార్తలు రాయించే వారే ప్రకటించాలని వారు కోరుతున్నారు. ఇటువంటి తప్పుడు రాతలు తప్పుడు ప్రకటనలు ఇవ్వడం వలన నియోజకవర్గం పార్టీ నేతల్లోనూ కార్యకర్తలను ప్రజల్లోనూ అయోమయ పరిస్థితి ఏర్పడే పరిస్థితి ఉందని,ఇటువంటి పరిస్థితికి గొంప కారణం కాకూడదని హితవు పలికారు.గొంప కృష్ణ అంటే ఎవరికీ వ్యతిరేకం కాదని ఆయన వెనుక ఉన్న కొంతమంది ఈ విధంగా రాయించడం దారుణం అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

నగరంలో ఉత్సాహభరితంగా

జగనన్న సురక్ష



విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ప్రజల ముంగిటికే ప్రభుత్వ సేవలు తీసుకొచ్చే బృహత్తర కార్యక్రమమైన జగనన్న సురక్ష పథకం నగరంలో ఉత్సాహభరితంగా సాగింది. కార్పొరేటర్లు, అధికారులు, సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి ప్రజలకు ధ్రువీకరణ పత్రాలు జారీకి అవసరమైన వివరాలను ముమ్మరంగా సేకరించారు. 11 రకాల ధ్రువీకరణ పత్రాలు అందించేందుకు నిర్దేశించిన విధానం ప్రకారం ప్రజల నుండి ఆధారాలను స్వీకరించి త్వరలో ధ్రువీకరణ పత్రాలు జారీ చేయనున్నారు. ఇందుకోసం సచివాలయాల వారీగా టీములను ఏర్పాటు చేయడమే కాకుండా రూపొందించిన డేటా ప్రకారం ఆయా తేదీలలో ప్రజలను కలిసి పథకం యొక్క విశిష్టతను వివరించి అవసరమైన డాక్యుమెంట్లను స్వీకరిస్తున్నారు. కుల, నివాస, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలతో పాటు మ్యుటేషన్ ఫర్ ట్రాన్సాక్షన్ అండ్ కరెక్షన్, కుటుంబ సభ్యుల ధ్రువీకరణాలు, వివాహ ధ్రువీకరణ పత్రాలు, ఆధార కార్డుతో మొబైల్ నెంబర్ అనుసంధానం, కౌలు రైతుల గుర్తింపు కార్డులు, కొత్త రేషన్ కార్డు విభజన వంటి 11 రకాల ధ్రువీకరణ పత్రాలు అందించే ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో ప్రజలు కూడా తమకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు పొందేందుకు ఆసక్తి చూపుతున్నారు. వాలంటీర్లకు తమ వివరాలను వెల్లడించి త్వరితగతిన ధ్రువీకరణ పత్రాలు అందజేయాలని కోరుతున్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రతి ఒక్కరికి ధ్రువీకరణ పత్రాలు అందించే ఏర్పాట్లు చేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్ శ్రీరాములు నాయుడు తెలిపారు. ఈ పథకం పట్ల పూర్తి అవగాహన పెంచుకొని ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

ఉత్సాహంగా ఒలింపిక్ డే రన్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఒలింపిక్ దినోత్సవం సందర్భంగా నగరంలో ఒలింపిక్ సంఘం ఆధ్వర్యంలో ఒలింపిక్ డే రన్ ఉత్సాహంగా జరిగింది. స్థానిక రాజీవ్ స్టేడియం నుంచి కోట వరకు రన్ జరిగింది. పెద్దఎత్తున యువత , క్రీడాకారులు పరుగులో పాల్గొన్నారు. పరుగులో పాల్గొన్న వారికి నిర్వాహకులు టీషర్టులు, టోపీలు అందజేశారు. ఒలింపిక్ డే రన్ ను ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ ఒలింపిక్ జ్యోతులను వెలిగించి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం సీనియర్ క్రీడాకారులను, వ్యాయామ ఉపాధ్యాయులను, జాతీయ క్రీడల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రఘువర్మ మాట్లాడుతూ క్రీడాకారులలో సమానత్వం కలిగించి, క్రీడాకారులకు క్రీడా స్ఫూర్తిని నింపాలనే ఉద్దేశ్యంతో ఒలింపిక్ డే రన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. విజయనగరం జిల్లా రాష్ట్ర స్థాయిలో ముందువరుసలో ఉండేవిధంగా క్రీడలను అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్ష , కార్యదర్శులు గురనా అయ్యలు, సి.హెచ్. వేణు గోపాలరావు లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల వల్ల దేహదారుద్యంతో పాటు స్నేహ సంబంధాలు మెరుగుపడతాయన్నారు. చిన్నతనం నుంచే క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని సూచించారు. గ్రామ స్థాయి నుండే వివిధ విభాగాల్లో మంచి ప్రతిభ కనబరచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు కె.సుభాష్ చంద్రబోస్, కోలగట్ల ప్రతాప్, టి.వి.భగవాన్ దాస్, కె.సన్యాసినాయుడు, కె. గోపాల్, వి.మల్లేశ్వరరావు, ఎలుగుబంటి రమణ, లీలా కృష్ణ,జి. శ్రీనివాసు,దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు రోడ్డు నియమాలు తప్పక పాటించాలి

విశాలాంధ్ర-సీతానగరం: వాహనదారులు రోడ్డునియమాలు తప్పనిసరిగా పాటించా లని సీతానగరం పోలీసులు తెలిపారు. ఆదివారం స్థానిక హనుమాన్ కూడలివద్ద వాహనాలు తనిఖీ చేశారు. గతంలో విధించిన అపరాధ రుసుం వసూలుచేసే చర్యలు చేపట్టారు. వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, అన్నిరకాల దృవీకరణ పత్రాలతో ప్రయాణాలు చేయాలని కోరారు.మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, ఇస్తే యజమానులుపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతీ రోజూ వాహనాలు తనిఖీలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాఎస్పీ అదేశాలు, సూచనలు సలహాలను పాటిస్తూ రాష్ట్రీయ రహదారిపై రెండు పూటలా వాహనాలు తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఎస్ఐ కుమారస్వామి, పోలీస్ సిబ్బంది సోమేశ్వరరావు, అప్పారావు, రామకృష్ణ, అబీబ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

జిపిఎస్ విధానానికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని నిర్మించాలి

పిఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సూర్యనారాయణ

విశాలాంధ్ర-బెలగాం : ఎపి జెఎసి చైర్మన్ బండి శ్రీనివాసరావులో మార్పు ఆనందదాయకమని పిఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అమరపు సూర్యనారాయణ అన్నారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఈ మధ్య బండి శ్రీనివాసరావుతో మాట్లాడినప్పుడు సమస్యలు పరిష్కారం కాకపోయినా అంతలా పొగడడం సరికాదని తెలిపిన మీదట సిఎస్ కి 24 సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం ఆనందాన్నిచ్చిందని సూర్యనారాయణ తెలిపారు. 2018 జులై 1వ తేదీ నుండి అమలైన వేతన సవరణ బకా యిలు రాబోయే ఐదు సంవత్సరాలలో ఇస్తాననడం సరికాదన్నారు. వెంటనే బకాయిలు చెల్లించెటట్లు, జిపిఎస్ విధానానికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని నిర్మించాలని జెఎసి నాయకత్వానికి హితవు పలికారు. 2018 జులై 1వ తేదీ నుండి వేతన సవరణ కమీషన్ నియమించుటకు ప్రభుత్వం పై ఒత్తిడి పెంచాలనీ, ఎప్పటి కరువుభత్యం అప్పుడే విడుదలకు కృషి చేయాలని కోరారు.

వైసీపీ అన్యాయాలు, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

-టీడీపీ నాయకులు పిలుపు - విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కోళ్ల..

విశాలాంధ్ర-శృంగవరపుకోట : విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు విశాఖపట్నం టీడీపీ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం పార్లమెంటరీ నియోజకవర్గం అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి శనివారం పాల్గొన్నారు. ఈ విస్తృత స్థాయి సమావేశంనకు ముఖ్య అతిధులుగా మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ద్వారపూడి రామారావు హాజరయ్యారు. ఈ మేరకు మాజీ మంత్రి మాట్లాడుతూ టీడీపీ చేపట్టిన భవిష్యత్ గ్యారెంటీ చైతన్య రథయాత్ర కార్యక్రమం ద్వారా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ పథకాల కార్యక్రమాలను ప్రజలకు వివరించి వారిలో చైతన్యం తీసుకురావాలని అన్నారు. అంతేకాకుండా వైసీపీ ప్రభుత్వ అన్యాయాలు, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి చెప్పడం జరగాలని తెలిపారు. జోన్ 1 లో జరుగుతున్న చైతన్య రథయాత్ర కార్యక్రమంనకు విశాఖ టీడీపీ పార్లమెంటరీ కమిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ కూడా విరివిగా పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఉత్తరాంధ్ర జోన్ 1లో ఉన్న 7 నియోజకవర్గాల టీడీపీ ఇంచార్జీలతో పాటు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పల రాంప్రసాద్, విశాఖ టీడీపీ పార్లమెంటరీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు మాస్టర్, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ (శ్రీను), రాష్ట్ర టీడీపీ అయ్యారక సాధికార సమితి కన్వీనర్ బంగారు రమేష్, విశాఖ టీడీపీ పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శులు కాపుగంటీ శ్రీనివాసు, కొరుపోలు అప్పారావు, కొత్తవలస మండలం టీడీపీ సీనియర్ నాయకులు లాలం అర్జునరావు, పొట్నూరు వేంకట రత్నాజీ, కొత్తవలస మాజీ ఎంపీటీసీ ఎల్లపు సూరిబాబు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కోటమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర- శృంగవరపుకోట: జిల్లా ప్రజల ఇల వేల్పు, కొట్టాం గ్రామదేవత కోటమ్మవారికి ఆదివారం ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఎస్.జగన్నాధం ఆధ్వర్యంలో ఉదయం నుంచి కుంకుమ పూజలతో పాటూ అర్చనలు జరిగాయి. జిల్లాలోని సుదూర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులు పసుపు, కుంకుమలతో పాటూ చీరలు, రవికెలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. బంధుమిత్రులతో తరలివచ్చిన భక్తులు ఆలయ ఆవరణలో గల షెడ్లలో వంటలు చేసుకుని సహపంక్తి భోజనాలు చేసారు.

బ్లడ్ బ్లాంక్ కార్యక్రమంలో టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-డెంకాడ: విజయ నగరం అశోక్ బంగ్లాలో రేపు మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్గజపతి రాజు జన్మదినం సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన బ్లడ్ బ్లాంక్ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు. నెల్లిమర్ల నియోజకవర్గం తెదేపా సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర రావు డెంకాడ మండలం టిడిపి ఉపాధ్యక్షులు పడాల చిన్నారావు, మాజీ నీటి ఆనకట్ట ఛైర్మెన్ కలిదిండి రంగరాజు, మాజీ ఎంపిటీసి కొర్నాన ఆదిబాబు, పైల మోహన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

సెంచూరియన్ లో రసవత్తరంగా లాన్ టెన్నిస్ పోటీలు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: సెంచూరియన్ విశ్వా విద్యాలయంలో లాన్ టెన్నిస్ పోటీలు రసవత్తరంగా సాగాయి. ఈ పోటీలు ఆదివారంతో ముగిసాయి. లాన్ టెన్నిస్ సింగిల్స్ లో విన్నర్ గా బి. మహేష్, రన్నర్ గా పి. ఎన్. రాజు నిలిచారు. అలాగే లాన్ టెన్నిస్ డబుల్స్ లో విన్నర్ గా టి. రామారావు, సుదర్శన్ రాజు, రన్నర్స్ లో జి. సన్యాసి రాజు, ఎస్. ప్రశాంత్ విజేతలుగా నిలిచారు. లాన్ టెన్నిస్ విన్నెర్స్ కు రూ.5000, రన్నర్స్ కు రూ.2500, ప్రోత్సాహక బహుమతి అందజేయనున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్. ఎస్. వర్మ, టెన్నిస్ కోచ్ ఆర్. శ్రీకాంత్, క్రీడల సహాయ సంచాలకులు డి. నారాయణ రావు, ఎస్టేట్ అధికారి ఎస్. ఎస్. రావుతో పాటు పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ఆదివారం పట్టణంలో వివిధ పాఠ శాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్లు మదర్ తెరిసా సేవా సంఘం అండ్ బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్షులు- త్యాడ ప్రసాద్ పట్నాయక్, అయ్యన్నపేట జంక్షన్ లో ఉన్న మదర్ తెరిసా కిడ్స్ స్కూల్ లో విద్యార్థులకు అందజేశారు. మదర్ తెరిసా సేవా సంఘం ఎప్పుడు కూడా పేద విద్యార్థులకు చదువు కోసం, అలాగే పేద పిల్లలు భవిష్యత్తు కోసం ఏ రకమైన సహాయం కావలిస్తే మా సంఘం దృష్టిలో పెడితే మా సంఘం తరపునుంచి తప్పకుండా చేతనైన సహాయంచేస్తామన్నారు.

మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి...

ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఈయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ వై నాయుడు

విశాలాంధ్ర-బెలగాం: మున్సిపల్ కార్మికుల జిల్లా స్థాయి సమావేశం ఆదివారం స్థానిక సుందరయ్య భవనంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్.వై నాయుడు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి షరతులు లేకుండా మున్సిపల్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రభుత్వ తీరుకు నిరసనగా రాష్ట్ర వ్యాప్త నిరసనలలో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లాలో పోరాట కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జూలై 5వ తేదీన ఉత్తరాంధ్ర జిల్లాల ప్రాంతీయ సదస్సు విశాఖపట్నంలో నిర్వహించి అనంతరం ఎమ్మెల్యేలు, మంత్రులకు వినతి పత్రాలు అందచేయడం, జూలై 20వ తేదీన మున్సిపల్ కార్యాలయాల ముట్టడి, జూలై 28, 29 తేదీలలో అన్ని పట్టణ కేంద్రాలలో దీక్షలు, ఆగస్టు 1వ తేదీన పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్ ముట్టడి, ఆగస్టు 17వ తేదీన చలో విజయవాడ తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే అన్ని మున్సిపాలిటీలలో మున్సిపల్ కార్మికులు నిరవదిక సమ్మె చేయనున్నట్లు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకులు పడాల భాస్కరరావు, పడాల వేణు, నాగవంశం మల్లేష్, తుపాకుల వెంకట్రావు, తుపాకుల రాముడు, చింతల సంజీవి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జిల్లా అధ్యక్షునిగా మానాపురం రవిచంద్రశేఖర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్(జాఫ్) జిల్లా అధ్యక్షులుగా మానాపురం రవిచంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా పరశురాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక సత్య విజన్ కార్యాలయంలో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్) సర్వసభ్య సమావేశం పూర్వ అధ్యక్షులు అవనాపు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గము ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది ఈ సందర్భంగా అవనాపు సత్యనారాయణ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై జాప్ నిరంతరం కృషి చేస్తుందని జర్నలిస్టులకు రైల్వే పాసులు మంజూరు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు మంజూర య్యేందుకు కృషిచేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మానాపురం రవిచంద్రశేఖర్ మాట్లాడుతూ జర్నలిస్టులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పెద్దలు దృష్టికి తీసుకువెళ్లి అధికా రులను సంప్రదించి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు ప్రధాన కార్యదర్శి పరశురాం మాట్లాడుతూ జర్నలిస్టులు వైద్య పరంగా విద్య పరంగా ఏ సమస్య వచ్చినా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు జర్నలిస్టుల హక్కులపై పోరాటాలకి సిద్ధమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు అల్లాడ రమణ , ఎన్ సన్యాసిరావు ,వి అశోక్ ,ఎస్ భార్గవ్, కార్య నిర్వహణ కార్యదర్శివి గౌరీ శంకర్ కార్యదర్శులుఎం హేమంత్ కుమార్,జి అరుణ్ కుమార్ ఆర్కే నాయుడు ఎస్ శంకర్రావు, కార్యవర్గ సభ్యులుఎం.వి శ్రీనివాస్, కే ప్రభాకర్ పట్నాయక్ ,కృష్ణారావు, హెచ్ శంకర్రావు, పి శ్రీనివాసరావు, బిఎన్‌విఎస్ఎస్ రమేష్, జి శ్రీనివాసరావు, రఘు మండ బంగార్రాజు రాజేష్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో గృహ నిర్మాణాలను పరిశీలించిన జమ్మాన

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్:/బెలగాం: ఆంధ్ర రాష్ట్రటిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ ఆదివారం అడ్డాపుశీలలో టిడ్కో హౌసింగ్ నిర్మాణాలను పరిశీలించారు. లబ్ధిదారులకు ఇళ్ళ నిర్మాణములో అనుసరిస్తున్న విధానమును, షీర్ వాల్ టెక్నాలజీ గురుంచి, నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్న విధానాలు అందిస్తున్న సదుపాయాల గురుంచి లబ్ధిదారులకు విపులముగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క రూపాయికే ఇళ్ళు ఇచ్చే ముఖ్యమంత్రి దేశములో ఎవ్వరైనా ఉన్నారు అంటే అది కేవలం ఒక్క వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి మాత్రమేనన్నారు. పార్వతీపురం లో నిర్మిస్తున్న మొత్తం ఇళ్ళు 678 కూడా సుమారుగా 80 కోట్ల వ్యయంతో నిర్మిస్తూ ఉచితంగా అందజేస్తున్నామని మంచినీటి సరఫరా 24 గంటలు వుండే విధంగా మురుగు నీరు పోయేందుకు ఎస్ ట్ పి నిర్మాణం చేపడుతున్నామన్నారు. అర్హులైన అందరికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ అయ్యే విధముగా ప్రత్యేక వార్డ్ వాలంటీర్ మరియు గ్రామ వార్డ్ సచివాలయం వ్యవస్థ ఏర్పాటు చెయ్యడం జరిగిందని దేశము మొత్తము మీద ఏ రాష్ట్రములో లేని విధముగా ప్రజల వద్దకు పాలన చేరువయ్యే దిశగా ప్రజా పరిపాలనలో వినూత్న మార్పులు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు.ప్రతిపక్షాలు సాగిస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడమే లక్ష్యంగా వై.యస్.ఆర్ సీపీ చేపట్టిన ప్రత్యేక కార్యక్రమమే జగనన్న కి చెప్పుదాం అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు పలువురు సర్పంచ్ లు ఎం.పి.టి.సి లు లబ్ధిదారులు పాల్గొన్నారు.

బేబీనాయన జన్మదిన సందర్భంగా 2వేల మందికి చీరలు పంపిణీ

విశాలాంధ్ర - బొబ్బిలి : టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బేబీనాయన జన్మదిన వేడుకల్లో సందర్భంగా పట్టణం గొల్లపల్లి లో మాజీ కౌన్సిల్ సభ్యులు బి తవిటినాయుడు ఆదివారం టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి బేబీనాయన ని గొల్లపల్లి ఆహ్వానించి ముందుగా శ్రీ శ్రీ శ్రీ దాడితల్లి అమ్మవారిని దర్శించి, అమ్మవారి ఆశీస్సులు పొంది,తదుపరి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టి, అనంతరం బేబీ నాయన జన్మదిన కేక్ కట్ చేయించి,వార్డు ప్రజలమధ్య అట్టహాసంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. తన సొంత నిధులతో గొల్లపల్లి లో రెండు వేల మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి గ్రామ పెద్దలు, జిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ కాకల వెంకట్రావు ,బొబ్బిలి పట్టణ అధ్యక్షులు రాంబార్కి.శరత్ బాబు ,తెలుగుదేశం పార్టీ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.నాపై ఉన్న అభిమానంతో ఇటువంటి మంచి సేవా కార్యక్రమం చేపట్టినటువంటి బొబ్బాది.తవిటినాయుడు కి టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి బేబీనాయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కంటివైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి జరజాపుపేటలో

సాధన యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. 250 మంది రోగులకు శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వైద్యులు పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కెఆర్ డి ప్రసాదరావు, ఎంఇఓ పి రామారావు ప్రారంభించారు. 48 రోగులకు శస్త్రచికిత్సలకు అవసరం కావడంతో ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్ చేయడానికి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి బస్సులో తరలించారు. కార్యక్రమంలో సాధన యువజన సంఘం అధ్యక్షులు పోలుబోతు దుర్గా ప్రసాద్, స్ఫూర్తి సేవాసమితి ప్రతినిధి సాయి కుమార్, మిత్రమా వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మద్దిల శ్రీనాథ్, నామాల తిరుపతిరావు, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, మద్దిల వాసు పాల్గొన్నారు.

పార్టీ అవకాశం ఇస్తే పార్వతీపురంలో పోటీ చేస్తా

జనసేన పార్టీ సిద్ధాంతాలు ఆశయాలు ప్రజల వద్దకు తీసుకు వెళ్తా

జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహన్ రావు



విశాలాంధ్ర-బెలగాం/పార్వతీపురం టౌన్: పార్టీ అవకాశమిస్తే పార్వతీపురం నియోజకవర్గంలో పోటీ చేస్తానని జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహన్‌రావు అన్నారు. ఆదివారం పార్వతీపురం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో పార్వతీపురం నియోజకవర్గ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్వతీపురం నియోజకవర్గం ఎస్సీ రిజర్వేషన్ కావడంతో తాను ఎస్సీని కావడంతో పార్టీ అవకాశమిచ్చి ఆదేశిస్తే పార్వతీపురం నియోజకవర్గంలో పోటీ చేస్తానన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గపు పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను తీసుకున్నారు. పార్వతీపురం నియోజకవర్గం లో పాలన అస్తవ్యస్తంగా ఉందన్నారు. దోపిడీ, దౌర్జన్యాలు, కబ్జాలు, అవకతవకలు, అన్యాయాలు, అక్రమ సంపాదనలు తదితరవి ప్రధాన ధ్యేయంగా పాలన సాగుతుందని ఆరోపించారు. పార్వతీపురం మున్సిపాలిటీలో కనీసం తాగునీరు ఇవ్వలేని పాలన సాగుతోందన్నారు. వాటికి సమాధానం జనసేన పార్టీ పాలనతోనే చెప్పగలమన్నారు. తనకు పార్టీ ఆదేశిస్తే రానున్న 2024లో పార్వతీపురం ఎస్సీ రిజర్వేషన్ నియోజకవర్గం పార్వతీపురం నుండి తాను పోటీ చేస్తానన్నారు. ఈలోపు పార్వతీపురంలో నివాసం ఏర్పరచుకొని పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలను, ప్రజల వద్దకు తీసుకు వెళ్లేందుకు అహర్నిశలు శ్రమిస్తానన్నారు. నియోజకవర్గపు అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. కులమతాలకు అతీతంగా జనసేన అధినేత కొణిదల పవన్‌కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధికి శ్రమిస్తానన్నారు. దోపిడీ, దౌర్జన్యం, కబ్జాలు, అన్యా యం, అక్రమ సంపాదన అవకతవకలు లేని పాలన అందిస్తానన్నారు. ప్రస్తుతం ప్రజలు జనసేన పార్టీని, ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్‌ను కోరుకుంటున్నారన్నారు. ఇప్పటికే గోదావరి జిల్లాలో వారాహి యాత్ర చూస్తే 2024లో జనసేనాని పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రిగా ప్రజలు నిర్ణయం తీసుకున్నట్లు రూఢీ అవుతుందన్నారు. కాబట్టి పార్వతీపురం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పార్టీ అభిమానులు, ప్రజలు, పార్టీ అధిష్టానం ఆదేశిస్తే పార్వతీపురం నియోజకవర్గంలో తాను పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ పార్వతీపురం నాయకులు చందక అనిల్ కుమార్, రెడ్డి కరుణ, గొర్లి చంటి, వంగల దాలి నాయుడు, బంటు శిరీష్, రాజాన రాంబాబు, నేయ్యగాపుల సురేష్, పైలా శ్రీనివాసరావు, రాజాన బాలు, రౌతు బాలాజీ నాయుడు, కాళీ, వీర మహిళలు, మండల అధ్యక్షురాలు ఆగూరుమని, బోనెల గోవిందమ్మ తదితరులు మాట్లాడుతూ జనసేన పార్టీకి, నాయకులకు, కార్యకర్తలకు, జనసైనికులకు ఎటువంటి మచ్చ లేకుండా, చెడ్డపేరు లేకుండా పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు అనుగుణంగా నడిచే నాయకుడు కావాలన్నారు. అలా ఉంటామంటే తమకు అభ్యంతరం లేదన్నారు. అనంతరం పార్వతీపురం నియోజకవర్గంలో పార్టీ బలాబలాలు అంచనా వేసి 2024లో గెలిచేందుకు వేసే ఎత్తుగడలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా జనసేన పార్టీ నాయకులు లీగల్ సెల్ అధ్యక్షులు డోల రాజేంద్ర ప్రసాద్, దంతులూరి రామచంద్రరాజు, పార్టీ సీనియర్ నాయకులు జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు త్యాడ రామకృష్ణారావు (బాలు) తదితరులు పాల్గొన్నారు.

ఏడువందల రోజుకుచేరిన అమ్మ ప్రసాద వితరణ

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లా ఆసుపత్రి ఆవరణలో అమ్మా సేవా సమితి అధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం 689రోజులు పూర్తి చేసుకొని ఏడువందల రోజుకు చేరుకొంది. వాత్సల్య అమృత వర్షిణిఅమ్మ సంపూర్ణ ప్రేమాశీస్సులతో జరుగుతున్న అన్న ప్రసాదవితరణ దాతల సహకారంతో ముందుకు సాగుతుందని సభ్యులు తెలిపారు.రోజు రోజుకూ అమ్మ అన్నప్రసాదవితరణకుఅనూహ్య స్పందన లభిస్తోందని చెప్పారు.ఆదివారం జల్దు వినయ్,జిల్లెళ్ళమూడి పూర్వ విద్యార్థి జక్కుశంకరరావులు సహకారంతో అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ప్రతీ రోజు 120మందినుండి 150మందికి సంతృప్తిగ అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో అమ్మసేవా సమితి సభ్యులు గంటేడ సోమేశ్వరరావు,బంటు తిరుపతిరావు ,ఆశపుసర్వేశ్వరరావు, జి.దాలినాయుడు,భవిరిపూడి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

మూడు రోజులుగా జరిగిన సెటిల్ టోర్నీలో కురుపాం జట్టు విజయం

విశాలాంధ్ర-కురుపాం : బొబ్బిలి కేంద్రంగా గత మూడు రోజులుగా జరిగినటువంటి సెటిల్ టోర్నీలో కురుపాం జట్టు విజయం సాధించింది. టోర్నీ గెలిచి ఆ యువత కురుపాం ఆదివారం రావడంతో సెటిల్ కోచ్ చిప్పాడా గోపి టోర్నీలో గెలిచినటువంటి అంత్రపల్లి రవికుమార్ , ఎడ్ల సుధీరికుమారును ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు ఏడు జిల్లాల నుండి పాల్గొన్నటువంటి సెటిల్ టోర్నీలో కురుపాం విజయం సాధించడం చాలా గర్వించదగ్గ విషయమని కురుపాంలో సెటిల్ ఆడే యువతకు ఇంకా ముస్ముందు రాష్ట్రస్థాయిలో కూడా ఆడడానికి తన వంతు సూచనలు సలహాలు ఇస్తూ సెటిల్ లో రాణించడానికి కృషి చేస్తానని అన్నారు.

పార్వతీపురం విద్యార్థిని జవహర్ నవోదయకు ఎంపిక

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం మునిసిపలిటీ కొత్తవలస మణికంఠ కాలనీకి చెందిన సాలాపు హరి చందన (హాల్ టిక్కెట్ నెం. 1071826) జవహార్ నవోదయకు (విజయనగరం జిల్లా కిల్తంపాలెం) ఎంపిక అయ్యింది. తల్లితండ్రులు సాలాపు తిరుపతిరావు, మండల శ్రీదేవి ఇద్దరూ ఉపాధ్యాయులు. ఈమె అక్క సాధన కూడా నవోదయలో (2020-21లో) సీటు సాధించింది. ఆమె ఎంపిక పట్ల తల్లితండ్రులు, బంధువులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు. చిన్ననాటి నుండే చదువుల్లో ఆసక్తి కనబరుస్తుండడంతో పాటు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కావడంతో చదువును ప్రోత్సహించారు. దీనితో ఆమె నవోదయ లో సీటు సాధించింది.

తలగాం లో పూర్తిగా

పూడుకు పోయిన కాల్వలు

రోడ్లుపైకి మురుగునీటితో ప్రజలు ఇబ్బందులు

విశాలాంధ్ర-వంగర: మండలంలో తలగాం గ్రామంలో ప్రధాన వీధిలో కాల్వలు పూర్తిగా పూడుకుపోయింది.కాల్వలు పూడుకు పోవటం వల్ల కాల్వలు ద్వారా గ్రామంలో వాడుక,వర్షం నీరు వెళ్లే మార్గంలేక పోవటంతో కాల్వలనుండి బయటకు పోవలసిన మురుగు నీరు రోడ్లు మీదుగా పారటంతో ప్రజలు ఆ మురుగు నీటిలో నుండి వెల్లటం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గరవుతున్నా మని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మురుగునీటివల్ల దోమలుతో ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కాలువలో పేరుకుపోయిన చెత్త వల్ల దోమలు,తదితర వాటివల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నప్పటకీ పంచాయతీ సెక్రటరీ కానీ,సంబంధిత అధికారులు ఎవ్వరూ పట్టించుకోవటం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.దోమ కాటు వల్ల మలేరియా, డెంగ్యూ తదితర జ్వరాలు వచ్చే ప్రమాదం ఉంటుందని ఆందోళన చెందుతున్నారు.దోమకాటు వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా మని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దోమ కాటు వల్ల వచ్చే జ్వరాలకు రక్త పరీక్ష చేయించాలి. మలేరియా అని నిర్థారణ అయితే క్రమం తప్పకుండా చికిత్స తీసుకోవాలి,అధి కీటకం కావటం మనుషుల రక్తం తాగి బతుకుతుంది. అయితే అలా అది రక్తం పీల్చేప్పుడు మన శరీరంలోకి కొన్ని క్రిములను కూడా విడుదల చేస్తుంది. ఆ క్రిముల వల్ల ఎన్నో వ్యాధులు వస్తాయి. అందులో మలేరియా డెంగ్యూ,బోధ కాలు వ్యాధులు వచ్చే ప్రమా ధముంటుంది.మలేరియా వల్ల తీవ్రమైన చలిజ్వరంతో మొదలవుతుంది. అదేవిధంగాతలనొప్పి, ఒంటినొప్పితో బాధపడతారు.వీటి లక్షణాలు ముఖ్యంగా మూడు దశలుగా గుర్తించవచ్చును. చలి, వణుకు, తలనొప్పితో బాధలు మొదలు అవుతాయి. రోగి దుప్పట్లు కప్పుకొంటాడు.. ఈ విధంగా 15 ని.ల నుండి 1 గంటవరకు ఉంటుంది.శరీరమంతా మంటలతో తీవ్రమైన జ్వరం వచ్చును.

భీజామృతంతో సామూహిక విత్తనశుద్ధి

విశాలాంధ్ర-సీతానగరం: ఖరీఫ్ సీజన్లో రైతులు వరినారు మడులకు వాడే విత్తనాలను ప్రకృతివ్యవసాయ సాగులో ప్రధానమైన బీజామృతంతో సామూహిక విత్తనశుద్ధి చేసుకొని జల్లాలని మండల వ్యవసాయ అధికారి ఎస్. అవినాష్ తెలిపారు.ఆదివారం మండలంలోని మరిపివలస గ్రామంలో జరిగిన విత్తనశుద్ధి కార్యక్రమంలో ఆయనపాల్గొన్నారు. బీజమృతం తయారీ గూర్చి వివరించారు. బీజామృతం తయారీకి ఆవుపేడ-5 కిలోలు, సున్నం - 50 గ్రాములు, నీరు - 20 లీటర్లు, ఆవు మూత్రం-5 లీటర్లు, పుట్టమట్టి-పిడికెడు కావాలని తెలిపారు. తయారుచేసే విధానం గూర్చి చెబుతూ ఒక మట్టిపాత్రలో 20లీటర్ల నీరు తీసుకొని, పేడను గుడ్డలో మూటగట్టి, నీటిలో వ్రేలాడదీయాలన్నారు. ఇందులో ఆవు మూత్రం, సున్నంకలపాలని, 12 గంటల సేపు అలాగే ఉంచి, రోజుకు 2 సార్లు కర్రతో కలపాలని దీంతో బీజామృతం తయారవుతుందన్నారు.బీజామృతంతో విత్తన శుద్ధి చేసుకోవచ్చని, విత్తడానికి సిద్దంగా ఉన్న విత్తనాలపై ఈ మిశ్రమాన్ని చల్లాలన్నారు. నీడలో ఆరబెట్టిన తర్వాత విత్తుకోవాలి. దీని వలన విత్తనంబాగా మొలకెత్తుతుందన్నారు. విత్తనం నుండి సంక్రమించే వ్యాధులను నియంత్రిస్తుందని, అరటి పిలకలను, చెరకు కణుపులను బీజామృతంలో ముంచి నాట్లు వేయాల న్నారు. వరి, ఉల్లి, మిరప, టమాటో, వంగ నార్లను బీజామృతంలో ముంచి నాటుకోవాలన్నారు. దీనిద్వారా నాటిన వాటికి పురుగు పట్టదన్నారు. ప్రకృతి వ్యవసాయ సాగుద్వారా తక్కువ ఖర్చుతో అధికదిగుబడిని సాధించడం జరుగు తుందన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయ సాగును ఆచరిస్తూ రసాయన ఎరువులు పురుగు మందులు లేని వ్యవసాయాన్ని సాగుచేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నరు. ఈకార్యక్రమంలో రైతులు,సచివాలయం వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

30లోగా పన్ను చెల్లించి వడ్డీ రాయితీ పొందండి

కమిషనర్ అప్పలనాయుడు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: మొదటి అర్ధ సంవత్సరంనకు సంభందించి చెల్లించవలసిన ఆస్థి పన్నులను ఈనెల 30 లోగా చెల్లించి వడ్డీ రాయితీ పొందాలని మున్సిపల్ కమిషనర్ జె.రామఅప్పల నాయుడు అన్నారు. ప్రజలు చెల్లించవలసిన పన్నులను మున్సిపాలిటీలోని పురసేవ కేంద్రంలో గాని, ఆన్లైన్ వెబ్సైట్ లోగాని, క్రెడిట్ కార్డ్ డెబిట్ కార్డ్ బ్యాంకింగ్ ద్వారా చెల్లించుకోవచ్చన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి తాము చెల్లించ వలసిన పన్నులను ఈనెల 30వ తేదీ లోగా చెల్లించి వడ్డీ రాయితీ పొంది ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్రలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల..

విశాలాంధ్ర-శృంగవరపుకోట: టీడీపీ అధిష్టానం చేపట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర బస్సుయాత్ర నర్సీపట్నం నియోజకవర్గంలోని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో మాకవరపాలెం మండలం, శెట్టిపాలెం నుండి శనివారం ప్రారంభమైందని శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తెలిపారు. ముందుగా తామరంలోని కామేశ్వరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినంతరం నాతవరం మండలం, డి.ఎర్రవరం గ్రామానికి చేరుకొని ఆ గ్రామ రైతులు, మహిళలతో అవగాహనా సదస్సులు నిర్వహిస్తామన్నారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో చేపట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ బరోసా చైతన్య రథయాత్ర బస్సుయాత్రకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు బ్రహ్మరధం పట్టారు. భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం ద్వారా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ పథకాల కార్యక్రమాలను ప్రజలకు వివరించి వారిలో చైతన్యం తీసుకురావడం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా వైసీపీ ప్రభుత్వ అన్యాయాలు, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి చెప్పడం జరిగిందని తెలిపారు. మరిఅదేవిధంగా సాయంత్రం నాలుగు గంటలకు నర్సీపట్నం, బంగార్రాజు థియేటర్ సమీపంలో బహిరంగ సభ ఉంటుందని, ఈ సభకు భారీగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ చైతన్య రథయాత్రలో ఉత్తరాంధ్ర జోన్ 1 నియోజకవర్గాల టీడీపీ ఇంచార్జీలతో పాటు మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కోళ్ల లలిత కుమారి గారు మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి శ్రీ కోళ్ళ బాలాజీ అప్పల రాంప్రసాద్ గారు, మాజీ ఎమ్మెల్యే %ఒ% విశాఖపట్నం పార్లమెంటరీ నియోజకవర్గం అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యేలు డా.కె.ఏ.నాయుడు, కూన రవి కుమార్, విశాఖ టీడీపీ పార్లమెంటరీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు మాస్టర్, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ (శ్రీను), రాష్ట్ర టీడీపీ అయ్యారక సాధికార సమితి కన్వీనర్ బంగారు రమేష్, విశాఖ టీడీపీ పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శులు కొరుపోలు అప్పారావు, కొత్తవలస మండలం టీడీపీ సీనియర్ నాయకులు లాలం అర్జునరావు, పొట్నూరు వేంకట రత్నాజీ, కొత్తవలస మాజీ ఎంపీటీసీ ఎల్లపు సూరిబాబు, శృంగవరపుకోట మండలం టీడీపీ పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

చెక్కూరు ఫార్మాస్యిటికల్ ఇండస్ట్రీ నీ విద్యార్థుల పరిశీలన

విశాలాంధ్ర-తెర్లాం: మండలం లో ఆదివారం వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ కు చెందిన విద్యార్థులు చెక్కూరు ఫార్మాస్యిటికల్ ఇండస్ట్రీ నీ ఇంటర్న్షిప్ లో భాగంగా పరిశీలించారు. ఈ కార్యక్రమం లో 13 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

'అలర్జిక్ పొదుగువాపు వ్యాధి'ని గుర్తించండి ఇలా..

- విశాలాంధ్ర ప్రతినిధితో ప్రభుత్వ పశువైద్య కేంద్రం సహాయ సంచాలకులు డాక్టర్ బి.గణపతిరావు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : మన ప్రాంతంలో పాడి పశువుల పెంపకంపై ఆధారపడి జీవించే రైతులు ఎక్కువ. నేడు పశు పోషకులను, పశు వైద్యులను తీవ్రంగా కలవర పరుస్తూ సవాలు విసురుతున్న వ్యాధి 'అలర్జిక్ పొదుగువాపు వ్యాధి' అని ప్రభుత్వ పశువైద్య కేంద్రం సహాయ సంచాలకులు డాక్టర్ బి.గణపతిరావు అన్నారు. అలర్జిక్ పొదుగువాపు వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు గురించి డాక్టర్ గణపతిరావు విశాలాంధ్ర ప్రతినిధితో వివరిస్తూ.. పాలు పితికేటప్పుడు కొన్ని సందర్భాల్లో రైతు చేతుల్లోనే అకస్మాత్తుగా గేదె శిరాలు వాచిపోవడం, అలర్జీ వల్ల వ్యాధి సంభవిస్తుంది కాబట్టి ఈ వ్యాధిని 'అలర్జిక్ పొదుగువాపు వ్యాధి' అని అంటారు. ఈ రకం వ్యాధిలో సూక్ష్మ జీవుల ప్రమేయం ఉండదు. ఈ వ్యాధి ఎక్కువగా మొదటి ఈత గ్రేడెడ్ ముర్రాజాతి పడ్డలలో ఈనిన 20 రోజుల లోపల ఎక్కువగా కనిపిస్తుంది. ఒక శిరానికి గాని, అంతకన్నా ఎక్కువ వాటికి గాని ఒకేసారి రావచ్చు. శిరాలు వాపు, పాలురాక పోవడం, పాల ఉత్పత్తి తగ్గడం, చికిత్స ఖర్చు పెరగడం జరుగుతుంది. వ్యాధి ఉధృతంగా సోకినప్పుడు శిరాలతో పాటు పొదుపు కూడా వాచిపోయి పాల ఉత్పత్తికి పనికిరాకుండా పోతుంది. ఈ వ్యాధి పాలిచ్చే పశువులలో ఏ సమయంలోనైనా సోకి రైతుకు నష్టం కలిగిస్తుంది.

-వ్యాధి లక్షణాలు పరిశీలిస్తే...

. పాలు పితికేటప్పుడు రైతు చేతుల్లోనే శిరాలు స్పాంజిలుగా అకస్మాత్తుగా కొన్ని సెకెండ్లలోనే 3-4 రెట్లు ఎక్కువ లావు అవుతాయి.

. శిరం ఎర్రగా, మెత్తగా ఉంటుంది. కొద్ది గంటల్లో గట్టి పడుతుంది.

. వాపు వల్ల చర్మం పలచబడి పాలు తీసేటప్పుడు ఏ మాత్రం గట్టిగా పాలు పితికినా, గోరు తగిలినా చర్మంపై పొర ఊడిపోతుంది.

. వైద్యం చేయించనిచో చన్నులు పొదుగు వరకు ఊడి రాలిపోయే ప్రమాదం కూడా ఉంటుంది. ఒక్కోసారి పాలధారలో రక్తము చారలు కనపడతాయి.

. శిరం చుట్టూ రింగులుగా వాపు ఏర్పడి, శిరం నాళంలోపల పూసను ప్రవేశపెట్టినట్టుపొదుగు క్రమేపి గట్టిపడి రాయిగా తయారవుతుంది.

. పాలలో ఎటువంటి మార్పులు సంభవించవు.

- చికిత్స... అలర్జిక్ పొదుగు వాపు వ్యాధి సోకిన పశువును సమీపంలో గల పశువైద్యుని వద్దకు వెంటనే సంప్రదించి తగిన వైద్యం ప్రారంభిస్తే ప్రయోజనం ఉంటుంది. ఆలస్యం చేసినట్టయితే పాలగ్రంధి, పాలు వచ్చే నాళం శాశ్వతంగా పాడవుతాయి. పశువైద్యుని సలహా మేరకు అంటిబయాటిక్స్, అంటి హిస్టమిక్స్, కార్టిజోన్ ఇంజక్షన్లు వాడాలి. ఫైలేరియా వ్యాధుల వల్ల సంభవించిన సందర్భాల్లో టివరెమెక్టిన్ ఇంజక్షన్లు ఇవ్వాల్సి ఉంటుంది. ఆలోపతిక్ మందులతో పాటు హెూమియో మందులు కూడా వాడితే ప్రయోజనం ఉంటుంది. అంటిసెప్టిక్ ద్రావణంలో శుభ్రం చేసి అంటిబయోటిక్/ అంటిసెప్టిక్ మందుతో శిరాలకు వ్రాయాలి. రైతు సోదరులు ఈ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండి వెంటనే చికిత్స చేయించాలి. తొలి చూలు పడ్డలు ఈనడానికి పది రోజుల ముందు పశువైద్యుని సంప్రదించి అలెర్జిక్ పొదుగు వాపు వ్యాధి రాకుండా చికిత్స చేయించాలి. చూడి కాలంలో గేదె పడ్డలకు ఏలిక పాముల నివారణ మందులు పట్టడం వలన వ్యాధి రాకుండా నివారించవచ్చు.

- త్వరితగతిన గుర్తించి చికిత్స చేయిస్తే ప్రయోజనం..

అలర్జిక్ పొదుగు వాపు వ్యాధి పాలిచ్చే పశువులలో ఏ సమయంలోనైనా సోకి రైతుకు నష్టం కలిగిస్తుంది. వ్యాధిబారిన పడకుండా ముందుగానే పాకలను పరిశుభ్రంగా ఉంచి, వీలైనంత పొడిగా ఉంచాలి. పాలు పితికే ముందు పొదుగును గోరువెచ్చని నీళ్లతో కడిగి శుభ్రమైన గుడ్డతో తుడవాలి. పాలు పితికేవారి చేతులకు గోళ్లు లేకుండా శుభ్రంగా ఉండాలి. పొదుగులో పాలు లేకుండా మొత్తం పితికివేయాలి. వ్యాధిని గుర్తించిన మరుక్షణమే చికిత్స చేయిస్తే ప్రయోజనం ఉంటుంది.

..డాక్టర్ బి.గణపతిరావు, పశువైద్య కేంద్రం సహాయ సంచాలకులు.

అంటిపేటలో జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన

కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని అంటిపేటసచివాలయంలో ఆదివారం జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే జోగారావు పాల్గొని అవగాహన కల్పించారు.సచివాలయంలో సమస్యలు చెప్పి సంబంధించిన ధృవపత్రాలు అందచేసిన అర్జీదారులకు సచివాలయం నుంచి జారీ చేసిన టోకెన్ ను ఎమ్మెల్యే అందజేసారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టడంలో భాగంగా జులై 1నుంచి ప్రారంభం కానున్న జగనన్న సురక్ష క్యాంప్ కార్యక్రమానికి ముందుగా ఆయా సచివాలపరిధిలో వాలంటీర్లు, గృహసారథులు, సచివాలయం కన్వీనర్లు అంతా కలిసి ఇంటింటికు సందర్శనచేసి జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన కల్పించే కార్యక్రమంలో పాల్గొన్నారు. వాలంటీర్లు, గృహసారథులు, సచివాలయం కన్వీనర్లతో కలిసి ఇంటింటికి వెళ్లి ఇంట్లో గల కుటుంబీకులు అందరినీ వ్యక్తిగతంగా కలుసుకుని వారికి ఏమైనా సమస్యలు ఉంటే అడిగి తెలుసుకుని వాటిని రిజిస్టర్ చేయించి ప్రభుత్వం అందించే 11 సేవలలో ఏదైనా వారికి అవసరం ఉందా లేదా అని అడిగి తెలుసుకుని గుర్తించిన ఆయా సమస్యలకు వారం రోజుల వ్యవధిలో అనగా జులై ఒకటవ తేదీన మండల కమిటీ మీ గ్రామానికి విచ్చేసి ఒక రోజంతా మీ మధ్యనే ఉండి మీ సమస్యలు అన్నిటినీ పరిష్కరించడం జరుగుతుందని ప్రజలకు తెలిపి సమస్యలు చెప్పిన వారికి టోకెన్ అందజేయాలని ఎమ్మెల్యే వారికి అవగాహన కల్పించడం జరిగినది.ఈఅవగాహన కార్యక్రమంలో వాలంటీర్లు, గృహసారదలు, కన్వీనర్లతో కలిసి మాట్లాడిన ఎమ్మెల్యే విధివిధానాలను గురించి వారితో చర్చించి ప్రతి ఒక్క వాలంటీరు, గృహసారధికూడా కుటుంబంలో గల సభ్యులందరినీ కూడా కలుసుకొని వారికున్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని నోట్ చేయించి ప్రభుత్వం అందిస్తున్న 11 సేవలలో వారి సమస్యలు ఏమైనా ఉంటే వాటిని జగనన్న సురక్ష క్యాంపు నిర్వహించిన రోజున పరిష్కరించి వారికి ఆయా ధ్రువపత్రాలను అందజేయాలని, 11 సేవలులో లేనివి ఏవైనా సమస్యలు ఉంటే వాటిని జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా రిజిస్టర్ చేసి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే అందరికీ దిశా నిర్దేశం చేయడం జరిగినది. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాన్ని అంతటిని జల్లెడపట్టి మరీ ప్రతి ఒక్క లబ్దిదారున్ని కలుసుకొని శతశాతం సమస్యలు పరిష్కార దిశగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అంతే కానీ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే ఈ కార్యక్రమాన్ని మొక్కు బడిగా మాత్రం నిర్వహించరాదని ఎమ్మెల్యే వారికి ఆదేశించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండల ప్రజా ప్రతినిధులు, వైసీపీ సీనియర్ నాయకులు, గృహసారదులు, సచివాలయం కన్వీనర్లు, వాలంటీర్లు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ...

అడ్డాపుశిలలో జనసేన గ్రామబాట

విశాలాంధ్ర-పార్వతీపురం: మండలంలోని అడ్డాపుశిల గ్రామంలో జనసేన గ్రామబాట కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. మండల జనసేన అధ్యక్షులు ఆగూరుమని ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నియోజకవర్గనేత అక్కివరపు మోహనరావు పాల్గొన్నారు. ప్రజలకు జనసేన పార్టీ సిద్ధాంతాలను ఆశయాలను గ్రామ ప్రజలకు వివరిస్తూ పార్టీ అధికారంలోకి తీసుకురావాలని, రానున్న ఎన్నికల్లో గాజుగ్లాసుపై ఓటువేసి పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని గెలిపించాలని కోరారు . ఈకార్యక్రమంలో జనసేన నాయకులు బంకురు పోలినాయుడు,పార్వతిపురం సీనియర్ నాయకులు గొర్లి చంటి, గుంట్రెడ్డి గౌరీ శంకర్, ఖాతా విశ్వేశ్వరరావు, చిట్లు గణేశ్వరరావు, అల్లు రమేష్, అక్కేన భాస్కర రావు, మీసాల వెంకటరమణ తదితర జనసైనికులు పాల్గొన్నారు.

గణేష్ కు ఉప గణాంక అధికారిగా పదోన్నతి



విశాలాంధ్ర-విజయనగరం: జిల్లా పరిషత్ కార్యాలయం లో సీనియర్ సహాయ కునిగా చేస్తున్న ఎం.ఎస్.ఆర్. గణేష్ కు పదోన్నతి కల్పిస్తూ పంచాయితీ రాజ్ శాఖ ఉన్నత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. పదోన్నతి ఉత్తర్వులను జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు గణేష్ కు అందజేసి అభినం దించారు. పదోన్నతిపై జిల్లా నీటి యాజమాన్య సంస్థ లో గణేష్ ఉప గణాంక అధికారిగా నియమితులయ్యారు.

సామూహిక కార్యక్రమాల ద్వారా..

ప్రమాదకరమైన వయ్యారిభామ కలుపు మొక్కలు నివారించాలి

- దేశంలో మొదటిసారిగా 1955వ సంవత్సరంలో గుర్తింపు
- ఈ మొక్కలు కనిపించిన వెంటనే పీకివేయాలనే ప్రేరణ వచ్చేలా చేయాలి
- వయ్యారిభామ కలుపు మొక్కలతో చివికిన సేంద్రీయ ఎరువు తయారు చేయవచ్చు
- గ్రీన్ఎర్త్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు బొబ్బిలి రామకృష్ణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : వయ్యారిభామ (పార్థీనియం హిస్టిరోఫోరస్) ఆస్టరేసి కుటుంబానికి చెందిన ఏకవార్షిక, ప్రమాదకరమైన కలుపుమొక్క. ఈ మొక్కను భారతదేశంలో మొదటిసారిగా 1955వ సంవత్సరంలో మహారాష్ట్రలోని పూనె ప్రాంతంలో గుర్తించారు. అప్పటి నుంచి ఈ కలుపు మొక్క దేశంలో చాలా వేగంగా అభివృద్ధి చెందుతోంది. వయ్యారిబామను వివిధ ప్రాంతాల్లో, వివిధ పేర్లతో పిలుస్తుంటారని గ్రీన్ఎర్త్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు బొబ్బిలి రామకృష్ణ తెలియజేసారు. వయ్యారిబామ ప్రమాదకరమైన కలుపు మొక్క గురించి ఆయన "విశాలాంధ్ర" ప్రతినిదితో ఆదివారం మాట్లాడుతూ.. వయ్యారిబామను చటక్ చాందిని, కాంగ్రెస్ గడ్డి, క్యారట్ గడ్డి, టీబీ, ఆకు, ముక్కుపుడకాకు అని పిలుస్తుంటారు. వయ్యారిబామ నుంచి విడుదలయ్యే జీవ రసాయనాల వల్ల పశువులకు, మనుషులకు చర్మ, శ్వాస సంబంధ వ్యాధులే కాకుండా పంట దిగుబడులు కూడా గణనీయంగా తగ్గుతాయి. ఈ కలుపు మొక్క బంజరు భూముల్లో, పంట పొలాల్లో కూడా విపరీతంగా వృద్ధి చెందటానికి ప్రధాన కారణం ఎక్కువ సంఖ్యలో మొక్కకు విత్తనాలు తయారు కావటమే కాకుండా, ఈ విత్తనాలు చాలా తేలికగా ఉండి ఇతర ప్రాంతాలకు నీటి ద్వారా, గాలి ద్వారా వ్యాప్తి చెందుతాయి. ఈ మొక్క అనావృష్టి పరిస్థితులను కూడా తట్టుకుంటుంది. వయ్యారిబామ కలుపు మొక్కలను సమూలంగా మన ప్రాంతాల నుంచి నిర్మూలించాలంటే రైతు సోదరులే కాకుండా చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు చైతన్యవంతులై సామూహికంగా సమగ్ర పార్థీనియం యాజమాన్య పద్ధతులను కనీసం గ్రామ లేదా మండలస్థాయిలో చేపట్టాల్సిన అవసరముందని తెలియజేసారు. అప్పటి విజయనగరం జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహర్ లాల్ జిల్లాలో వయ్యారిభామ నిర్మూలనకు శ్రీకారం చుట్టారు. అయితే ఈ కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు కొనసాగిస్తూ విస్తృతం చేయాల్సిన అవసరం ప్రజలందరిపై ఉందన్నారు.

- సామూహిక కార్యక్రమాలు..

ప్రజలందరిలోను ముఖ్యంగా స్కూలు పిల్లల్లో పార్థీనియం కలుపు మొక్క వల్ల జరిగే నష్టాలను గురించి అవగాహన కల్పించటంతో పాటు ఈ మొక్కలు కనిపించిన వెంటనే పీకి వేయాలనే ప్రేరణ వచ్చేటట్లు పెద్ద ఎత్తున కార్యక్రమాలను ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థల ద్వారా చేపట్టాలి. పార్థీనియం కలుపు మొక్కలను పూతకు రాకముందే రసాయనాలైన గ్లైపోసేట్ 10 మిల్లీలీటర్లుయూరియా 10 గ్రాములు లీటరు నీటికి కలిపి మొక్కల మీద పిచికారి చేయాలి. లేదా చేతులతో పీకివేయాలి. ఎందుకంటే ఈ మొక్కద్వారా అధిక సంఖ్యలో తయారయ్యే విత్తనోత్పత్తిని అరికట్టవచ్చు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా వయ్యారిభామ కలుపు మొక్కలను ఎప్పటికప్పుడు నిర్మూలించే పనులను చేపట్టినట్టయితే మంచి ఫలితాలు సాధించవచ్చు.

- వయ్యారిబామ మొక్కలతో సేంద్రీయ ఎరువు తయారీ ఇలా..

రసాయనిక ఎరువుల ధరలు ఎక్కువగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో వయ్యారిబామ మొక్కల నుంచి సారవంతమైన సేంద్రీయ ఎరువుగా తయారు చేసుకోవచ్చు. దీనికోసం 10%ఇ6ఇ%3 మీటర్ల పొడవు, వెడల్పు, లోతు పరిమాణంలో గుంటను నీరు నిలవని ఎత్తైన ప్రదేశంలో ఏర్పాటు చేయాలి. ఈ గుంటలో ప్రతి 50 కిలోల పార్థీనియం మొక్కలకు 10కిలోల మట్టి, 500 గ్రాముల యూరియా, 3 కిలోల రాక్ఫాస్ఫేట్-50 గ్రాముల ట్రైకోడెర్మా విరిడి అనే జీవశిలీంద్రాన్ని చల్లి పార్థీనియం మొక్కలను వరుసలుగా గుంట అడుగుభాగం నుంచి భూమి మీద ఒక అడుగు ఎత్తు వరకు పేర్చాలి. ఈ విధంగా పేర్చేటప్పుడు కాళ్లతో బాగా తొక్కాలి. తగినంత తేమ ఉండేలా జాగ్రత్త పడాలి. గుంటలోకి వర్షపునీరు చేరకుండా డోమ్ ఆకారంలో గుంట పైభాగాన్ని చేసి ఆ తర్వాత ఆవు పేడ లేదా ఎర్రమన్నుతో కప్పాలి. సుమారు 4 నుంచి 5 నెలల కాలంలో సేంద్రీయ ఎరువును పార్థీనియం నుంచి తయారు చేసుకోవచ్చు. దీనిలో పశువుల ఎరువు కన్నా రెండు రెట్లు అధిక మోతాదులో నత్రజని, భాస్వరం, పొటాషియంఉంటుందని శాస్త్రవేత్తల పరిశోధనలో తేలింది. కాబట్టి రైతుసోదరులు వయ్యారిబామ కలుపు మొక్కలను వినియోగించి చివికిన సేంద్రీయ ఎరువు తయారు చేసుకోవటం ఉత్తమం. 5 నెలల పాటు గుంతలో పార్థీనియం కలుపు మొక్కలు ఉండటం వల్ల విత్తనాలు మొలకెత్తే శక్తిని కోల్పోతాయి.

వయ్యారి భామ మొక్కలను తొలగిస్తున్న ఉపాధి కూలీలు

- అందరి భాగస్వామ్యంతోనే నివారించగలం..

వయ్యారిబామ కలుపు మొక్కలు కనిపించిన వెంటనే పీకి వేయాలనే ప్రేరణ అందరిలో రావాలి. ప్రత్యేకించి పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, రైతులకు వయ్యారిబామ కలుపు మొక్కలు వలన కలిగే అనర్థాలపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. అందరి సహకారంతోనే వయ్యారిభామ కలుపు మొక్కల నివారణ సాధ్యం. **-బొబ్బిలి రామకృష్ణ,** గ్రీన్ఎర్త్ ఆర్గనైజేషన్,